# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం | 5 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 6


### వైఫల్యాలు కప్పి పుచ్చుకునేందుకే

# బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు

**కేసిఆర్ పాలనలో దగాపడ్డ అన్ని వర్గాల ప్రజలు**

**రాష్ట్ర ప్రయోజనాలు కాపాడలేని కేసిఆర్ కు సీఎం గా కొనసాగే నైతిక హక్కు లేదు**

**తెలంగాణ ప్రజలను కించపరిచిన మోడికి**

**తెలంగాణ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదు**

**కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ధ్వజం**



జగిత్యాల,ఏప్రిల్04(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ వైఫల్యాలను చర్చకు రానీయకుండా కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలతో పార్టి కార్యకర్తలు, నాయకుల అసంత్రుప్తి తొలగించుతారెమోగాని ప్రజల్లోని అసంత్రుప్తిని తొలగించలేరని మండిపడ్డారు. జగిత్యాల ఇందిరాభవన్ లో మంగళవారం జీవన్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తోలినాళ్లలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తామని హామి ఇచ్చి తిరిగి 2018 లో రెండో పర్యాయం కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూం పథకం కనుమరుగయిందని ఆరోపించారు. 8ఏళ్లలో ఇళ్ల నిర్మాణ వ్యయం రెట్టింపు కాగా, స్వంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు వారికి ఆర్థిక సహాయం రూ.5లక్షల నుండి 3 లక్షలకు కుదించడం సరికాదన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గానికి మూడు వేల చోప్పున 3.60 లక్షల డబుల్ బెడ్ రూం ఇండ్లు సీఎం విచక్షణ మేరకు మరో 40 వేల మంజూరుకు బడ్జెట్లో రూ.12వేల కోట్లు నిధులు కేటాయించినా ఒక్క ఇల్లు కూడా నిర్మాణం చేపట్టలేదని జీవన్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. 2023-24 లో ఆర్థిక సంవత్సరంలో సైతం మళ్లి నాలుగు లక్షల డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మిస్తామని నిదులు కేటాయించారని గుర్తు చేస్తూ గతంలో నాలుగు లక్షల డబుల్ బెడ్ రూం ఇల్ల నిర్మాణ సంగతేమిటని జీవన్‌రెడ్డి మిగతా 2లో..

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ



### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్,మార్చి 04( మనంన్యూస్)బిఆర్ఎస్ పార్టీకీ కార్యకర్తలే బలమని, ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.కరీంనగర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్త గజ్జల దినేష్ కుమార్ గత సంవత్సరం దురదృష్టవశాత్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా అతని కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తరపున మంజూరైన బీమా డబ్బులు 2 లక్షల రూపాయల చెక్కును అతని కుటుంబ సభ్యులకు మంత్రి గంగుల కమలాకర్ మంగళవారం మీ సేవ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూచనిపోయిన కార్యకర్త కుటుంబానికి పార్టీ భీమా చెక్కు కొండంత భరోసా అన్నారు.

పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల భీమా అందిస్తున్న ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. కార్యకర్తలు లేనిదే నాయకులు లేరనీ, ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.

# పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేదు

**- పదవతరగతి పరీక్షా కేంద్రాల వద్ద**

**కఠినంగా 144 సెక్షన్ అమలు**

**: కరీంనగర్ అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 4 (మనం న్యూస్): జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల విధులకు హజరయ్యే విద్యార్థులు, సిబ్బంది, ఆకస్మిక తనిఖీకి వచ్చే అధికారులను కూడా ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ తో పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పదవ తరగతి పరీక్షల నిర్వహణ, చేపట్టవలసిన ఏర్పాట్లపై హైదరాబాద్ నుండి విద్యాశాఖ ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్లు, పోలీస్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లో చేపడుతున్న ఏర్పాట్లను గురించి మంత్రికి, అధికారులకు వివరించారు. జిల్లాలో 76 పరీక్ష కేంద్రాల్లో రెండు రోజులు జరిగిన పదవ తరగతి పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయన్నారు. ఇకపై జరిగే పరీక్షలను కూడా సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో ఇప్పటికే జిల్లాస్థాయి సమావేశాలను నిర్వహించి సూచనలు, ఆదేశాలను జారిచేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టంగా 144 సెక్షన్ ను అమలు చేస్తున్నట్లు, పరీక్షా కేంద్రాల వద్ద ఆశా, ఎఎన్ఎంలనకు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్, రెవెన్యూ, ఫ్లయింగ్ స్క్వాడ్స్ అధికారులను అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు. ఇకపై జరగనున్న పరీక్షలకు స్థానిక మండల తహసీల్దార్లు, యంపిడిఓలు, ఇతర సంబంధిత మండలస్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు. పరీక్ష జరిగే సమయంలో కేంద్రాల వద్ద ఎవరు కూడా గుమిగూడి ఉండకుండా స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాలను పర్యవేక్షించేలా పెట్రోలింగ్ నిర్వహింపజేస్తున్నట్లు గరిమా అగర్వాల్ తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పశ్నాపత్రాలను కేంద్రాలకు చేర్చడం మొదలు పరీక్షా అనంతరం జవాబు పత్రాలను పోస్టల్ శాఖకు చేర్చడం వరకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. పశ్నాపత్రాల తరలింపులో వాహనాలకు ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటి జాబితాను నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. అదనపు పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వారీగా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఎస్సై స్థాయి అధికారిని అప్రమత్తంగా ఉంచడం జరిగిందని, ప్రతిరోజు పరీక్ష ముగిసే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు ఆనంద్ కుమార్, హరిసింగ్ లు, విద్యాశాఖాధికారి జనార్దన్ రావు, ఏసీపీలు కరుణాకర్, తుల శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలు కప్పి పుచ్చుకునేందుకే

# బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు

మొదటి పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి కేసిఆర్ ను నిలదీశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు అమలు చేస్తున్నామని చెబుతూ తెలంగాణ రోల్ మోడల్ అంటూ ప్రచారం చేసుకుంటూ దళితులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో యూపిఏ అధికారంలో ఉన్నప్పుడు యూపిఏ చైర్‌పర్సన్ సోనియా గాంధి ఆధ్వర్యంలో జనాభా ప్రాతిపాదికన బడ్జెట్ కేటాయించాలని ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టం చేశామని ఆయన గుర్తు చేశారు. ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించిన రూ.30 వేల కోట్లు రాష్ట్ర ఖజానాలో ఉన్నాయని, బహుజన మేధావులు ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తే 10 లక్షలతో దళిత బంధు స్కీం తెరపైకి తీసుకువచ్చారని వివరించారు. 2022-23 లో ప్రతి నియోజకవర్గానికి 1500 మందికి 10 లక్షల చొప్పున దళిత బంధు కేటాయించేందుకు బడ్జెట్లో రూ.17,700 కోట్లు కేటాయించినా ఒక్కరికి కూడా దళిత బంధు ఇవ్వలేదని మండిపడ్డారు. మరో మారు 2023-24 ఆర్థిక సంవత్సరంలో సైతం అవే నిధులను దళిత బంధుకు కేటాయించారని గతంలో కేటాయించిన నిధులు ఎటుపోయాయని చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత బిడ్డగా దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడంలో మీ వైఫల్యం లేదని, ఖర్చు చేయడంలో మీకు బాధ్యత లేదా అని మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గిరిజనులకు గిరిజన బంధు ఇస్తామని చెప్పి మరిచారని ఇదే అంశాన్ని శాసన మండలి సమావేశాల్లో లేవనెత్తితే సమాధానం లేదన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి నాలుగేళ్లు గడిచిపోయాయని, గిరిజనులకు రిజర్వేషన్ పెంచడంలో కేంద్రంపై నెపం నెట్టూతూ ఆరేళ్ల గిరిజన హక్కులను కాలరాశారని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. శాసనమండలి వేదికగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తికి ప్రకటించి ఏడాది గడుస్తున్నా ఇప్పటికి ఉద్యోగాల భర్తి చేస్తామని చెప్పి ఇప్పటికి కేవలం 17వేల ఉద్యోగాల భర్తికి మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని ఎద్దేవ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పేపర్లు అంగట్లో అమ్మకానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. జనాభాలో 50శాతం ఉన్న బలహీన వర్గాల కోసం స్వయం ఉపాధి పథకాలు కూడా అమలు చేయడం లేదని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందంటూ చెబుతున్న సీఎం కేసిఆర్ బడ్జెట్ కేటాయింపు మాత్రం మీ చేతిలో ఉంటే ఎందుకు లేదని ప్రశ్నించారు.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సహాకారమైందని గుర్తు చేస్తూ రాష్ట్ర ప్రజల హక్కుల సాధించడంలో సీఎం కేసిఆర్ వైఫల్యం చెందారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. ఇకనైనా వాస్తవాలను గ్రహించి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మన్ కుమార్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, వర్తక సంఘం అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, చాంద్ పాషా, బీరం రాజేష్, లైసెట్టి విజయ్, చిలుముల లక్ష్మన్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ జూనియర్ కాలేజిలో ఉచితంగా ఎంసెట్, నీట్ కోచింగ్



కొత్తపల్లి,ఏప్రిల్4(మనం న్యూస్): కరీంనగర్ శివారు రేకుర్తి లోని ఢిల్లీ జూనియర్ కాలేజ్,ఐఐటి నీట్ అకాడమీ లో ఈనెల 5వ తేదీ నుండి ఎంసెట్ , జేఈఈ మెయిన్స్ ,నీట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు ఢిల్లీ జూనియర్ కాలేజ్ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాల లలో నిష్ణా తులైన బోధకుల చేత కోచింగ్ ఇప్పిస్తున్నా మని ఈ అవకాశాన్ని పేద మధ్య తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విజయవంతంగా పోటీ పరీక్షల లో గెలుపు సాధించాలని వెల్లడించారు.

## పంటలను పరిశీలించిన మాజీ జడ్‌పి చైర్మన్ అడ్లూరి



ధర్మారం, మార్చి 04 (మనం న్యూస్ ) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలవనపర్తి గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పర్యటించి,పంట పొలాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణం లోని మార్పుల వల్ల పొలం నాటు వేసిన తొలి దశలో రైతులు 4 నుండి 5 సార్లు మందులు పిచికారి చేశారని,కొంత పొలాలు కొలుకున్నాయని అనుకుంటున్న తరుణంలో మళ్ళీ వాతావరణం లోని మార్పులు,అకాల వర్షాల వల్ల వరి పొలాలు చివరి దశలో మెడ విరుపు,రాగి గొట్టం తో పొలం ఊస తిరిగి రైతులు నష్టపోతున్నారని అన్నారు.రైతులు పంటలు కోసం చాలా పెట్టుబడి పెట్టారని తెలిపారు. ఇప్పటి వరకు ఒక్క వ్యవసాయ అధికారి క్షేత్ర స్థాయిలో పంటలు పరిశీలించ చలేదని అన్నారు.కౌలు రైతులు కౌలు చెల్లించలేని పరిస్థితి లో ఉన్నారన్నారు.వెంటనే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులచే పంటపొలాల నష్టం సర్వే చేపించి,రైతులను మరియు కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్,మోటపలుకుల అశోక్,మోటపలుకుల సత్యం, సోగాల తిరుపతి, మహ్మద్ అష్రాఫ్, పోల్ దాసరి సంతోష్,సాగంటి శ్రీనివాస్, వేల్పుల శంకర్,కారిపాకల స్వామి,బుర్రల శ్రీనివాస్, పోల్ దాసరి నరేష్,రేగుల హరీష్,తోడేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు



జమ్మికుంట, ఏప్రిల్ 4 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. జమ్మికుంటలోని 11వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ములుగు ప్రణీత, వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా, డాక్టర్ రవీందర్ రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, నరేందర్, కంటి వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ కమిటీ వ్యవహారాలు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు

### మజీద్ కమిటీ మాజీ సభ్యులు



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 4 (మనం న్యూస్): మజీద్ కమిటీ వ్యవహారాలను కొంత మంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారని కమిటీ మాజీ సభ్యులు ఆరోపించారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మజీద్ కమిటీ మాజీ సభ్యులు ఎండి.ముస్తఫా, జాకీర్, షంషు,ఖాజా, బాబా, మన్ సూర్ తదితరులు మంగళవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇష్టానుసారం సొసైటీలను ఏర్పరచుకుంటూ, నిబంధనలను మారుస్తూ, కేవలం తమ అధికారమే నడవాలని, పోటీ రాకూడదనే నెపంతో కొందరు మజీద్ కమిటీలో రకరకాల సొసైటీల పేర్లను పొందు పరుస్తూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. 2011- 108 రిజిస్ట్రేషన్ ప్రకారం ఎన్నికలలో పోటీ చేశామని, దాని ప్రకారమే ఇప్పటివరకు అందరూ పోటీ చేశారని, అంతేకాకుండా మజీద్ కమిటీ వనరులు, దానికి సంబంధించిన ఆదాయపు లెక్కలు కూడా 2011-108 సొసైటీ ద్వారానే కొనసాగుతున్నాయని తెలిపారు. కానీ ఇటీవల జరిపిన మజీద్ కమిటీ అధ్యక్ష ఎన్నికలలో మజీద్ కమిటీ అధ్యక్షుడు యూసుఫ్ మరో 11, 2023 అనే సొసైటీని పాత సొసైటీకి జతపరిచి, దీని ప్రకారం ఎన్నికలు నిర్వహించామని చెబుతూ తమ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా మజీద్ కమిటీ నిధులు 17 లక్షల రూపాయల వరకు స్వయంగా వాడుకున్నానని యూసుఫ్ మజీద్ కమిటీ సమావేశాలలో పలుమార్లు ఒప్పుకున్నారన్నారు. ముస్తఫా మాట్లాడుతూ మజీద్ కమిటీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం తాను సర్టిఫికెట్లను జతపరిచానని, వాటిని మార్ఫింగ్ చేసి నోటీసు ఇచ్చారని తెలిపారు. ఆ సమయంలో తప్పుడు సర్టిఫికెట్లుగా ధృవీకరించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, నోటీసు ఇచ్చారని తెలిపారు. 2011, 108 సొసైటీ ప్రకారం గతంలో గెలుపొంది, రెండు సంవత్సరాలు కమిటీ బాధ్యతలు చేపట్టానని, ఎలా తాను అనర్హుడనో తెలపాలని ముస్తఫా ప్రశ్నించారు. సామరస్యంగా అందరూ కలిసి మెలిసి ఉండి అభివృద్ధి కొరకు పాటుపడాలని, తనకు ప్రజాస్వామ్యం ప్రకారం కమిటీ బాధ్యతలు అప్పగించాలని కోరారు.



## ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్

కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 4 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గంధం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్లు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు మంగ పెంటయ్య, సర్పంచులు భీమేష్, శ్రీనివాస్, తిరుపతి, పార్టీ నాయకులు గోపాల్ నాయక్ ,షర్పుద్దీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులను నిరసిస్తూ కాంగ్రెస్ రాస్తారోకో



జమ్మికుంట, ఏప్రిల్ 4 (మనం న్యూస్): పదవ తరగతి ప్రశ్న పత్రం లీకేజీకి నిరసనగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ హైదరాబాదులో ఆందోళన చేపడితే అక్రమంగా అరెస్టు చేసి 14 రోజులు రిమాండ్ విధించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట బస్టాండ్ వద్ద మంగళవారం రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ సలీం పాషా మాట్లాడుతూ అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..? అని ప్రశ్నించారు. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ప్రభుత్వం పనిగా మారిందన్నారు. బల్మూరి వెంకట్ విడుదలయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాజీ డైరెక్టర్ సలీం, మాజీ ఓబిసి సెల్ ప్రెసిడెంట్ చిన్నింటి నాగేంద్ర, నాయకులు శ్రీనివాస్, పంధిళ్ల శంకర్, రంజిత్ రెడ్డి, మొగిలి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ హాస్పిటల్లో ఫీజులు నియంత్రించాలి




సిరిసిల్ల టౌన్,మార్చి04 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో స్థానిక సిఐటియు కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకర్ల

## పర్మిషన్ లేని ప్రయివేట్ హాస్పిటల్ సీజ్ చేయాలి

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎరవెల్లి నాగరాజు

సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు జ్వరం, చిన్న చిన్న సమస్యలతో ప్రవేట్ హాస్పిటల్ కి వస్తే టెస్టుల పేరుతో వేల రూపాయలు వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయక ప్రజల దగ్గర నుండి స్కానింగ్ సెంటర్ లు స్కానింగ్ పేరుతో హద్దు అదుపు లేకుండా వేల రూపాయలు వసూళ్లు చేస్తున్నారన్నారు.ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేసే డాక్టర్లు కూడా ప్రైవేట్ హాస్పిటల్ ఉండడంవల్ల సమయానికి రాకపోవడం మరియు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను వారి హాస్పిటల్ కి రప్పించుకొని వైద్యం నిర్వహిస్తున్నారని తెలిపారు. వెంటనే వారి పైన చర్యలు కూడా తీసుకొా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జవ్వాజి విమల, మల్లారపు ప్రశాంత్, నాయకులు మహ్మద్ అక్రం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

కరీంనగర్,మార్చి04 (మనంన్యూస్): నగరంలోని ధన్గర్ వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి సౌకర్యాలు ఉన్నాయా లేదా అని, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసులు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకిసెల్ ఫోన్‌లను అనుమతించవద్దని, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐయంఏ వైద్యులు ధర్నా




కరీంనగర్ టౌన్, మార్చి04( మనంన్యూస్): రాజస్థాన్ రాష్ట్ర ఐయంఏ వైద్యులకు సంఘీభావంగా ఐయంఏ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ లోని గీతాభవన్ చౌరస్తా వద్ద వైద్యులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐయంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డా. రామ్ కిరణ్ పొలాస మాట్లాడుతూ ఇలాంటి లోపభూయిష్టమైన చట్టాలను అమలు చేయడం సరి కాదని వీటి వల్ల ప్రజలు నష్టపోతారని, వారికి సరైన సమయంలో అత్యవసర చికిత్స అందక వైద్యం అందించాల్సిన విలువైన సమయాన్ని సరైన వసతులు లేని హాస్పి టల్స్ ఉచిత వైద్యం పేరిట ఉంచి కాలయాపన చేయడం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఉంటుంది అని తెలిపారు. దీనికి బదులుగా ప్రభుత్వ హాస్పిటల్స్ ను ఆధునిక సౌకర్యాలతో సమృద్ధి పరిచి ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా. వెంకట్ రెడ్డి, డా. మహే ష్, డా భాగ్యరెడ్డి, డా అలీం, డా. రాజేశ్వర్, డా. ఝూన్సీ, డా శేష శైలజ, డా. మానసతో పాటు సుమారు 150 మంది వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్( సి.బి.యస్.ఇ)లో ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్



కరీంనగర్ , మార్చి04( మనం న్యూస్): స్థానిక పద్మా నగర్ లోని పారమిత హెరిటేజ్ సి.బి యస్.సి పాఠశాలలోమంగళవారం రోజున విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించి పలువురి ప్రశంసలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రసాద్ రావు ఈ వేడుకకు విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ ఎగ్జిబిషన్‌లో 250 మంది విద్యార్థులతో అన్ని పారమిత శాఖల నుండి మొత్తం 40 గ్రూపులు పాల్గొన్నాయి.గత ఫిబ్రవరి నెలలో 2000 మంది విద్యార్థులతో 400 గ్రూపులు తమ ప్రాజెక్టును ప్రదర్శించిన ఇంట్రా స్కూల్ పి.బి.యల్ ఎగ్జిబిషన్ నుండి ఈ గ్రూపులు ఎంపిక చేయబడ్డాయి. ప్రశాంత్ దివేకర్ జ్ఞాన్ ప్రభోదిని పూనె నుండి 16 మంది న్యాయనిర్ణేతల బృందంతో సహా ప్రతిష్టాత్మక సంస్థల నుండి స్థానిక బృందాలు ప్రాజెక్టును మూల్యాంకనం చేయడానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పి.బి.యల్ ప్రోగ్రాం హెడ్. లలిత్ మోహన్ సాహు, డైరెక్టర్లు ప్రసూనా, అనుకర్ రావు, రష్మిత ప్రసాద్, వినోద్ రావు, వి.యు యం. ప్రసాద్, హన్మంత్ రావు, , ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



ఇల్లందకుంట, మార్చి04(మనం న్యూస్): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బల్మూర్ వెంకట్ అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ వికారాబాద్, తాండూరులో పదవ తరగతి తెలుగు ప్రశ్న పత్రం సామాజిక మాధ్యమలలో ప్రత్యక్షమవటాన్ని బాల్మూరి వెంకట్ ఎస్ ఎస్‌సిబోర్డు ఎదుట శాంతియుతంగా నిరసన తెలియజేస్తే పోలీసులు అక్రమంగా అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం బల్మూరి వెంకట్ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కళ్లెం తిరుపతి రెడ్డి, ఆరెలి రమేష్ గౌడ్, మంకు ఐలయ్య, మరి వీరారెడ్డి, జిల్లెల్ల జలంధర్ రెడ్డి, సప్పి రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు మారేపల్లి వంశీ, జిల్లాల సందీప్ రెడ్డి,కళ్లెం అజయ్ రెడ్డి, నాయకులు పసునూటి అన్వేష్, చాతల మధు తదితరులు పాల్గొన్నారు

## నేడు కరీంనగర్‌లో దసరా సినిమా విజయోత్సవ సభ



కరీంనగర్,మార్చి04 (మనంన్యూస్): సింగరేణి బొగ్గు గని జీవితాల నేపథ్యాలు, తెలంగాణ యాసతో నేచురల్ స్టార్ నాని, మహానటి కీర్తి సురేష్ నటించిన ' దసరా ' చిత్రం శ్రీరామ నవమి రోజు విడుదలై హిట్ టాక్ తో మంచి రెస్పాన్స్ సొంత చేసుకోగా, కరీంనగర్ లో విజయోత్సవ సభ నిర్వహించాలని చిత్ర యూనిట్ నిర్ణయించింది. రేపు కరీంనగర్ లోని స్థానిక ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో బుధవారం సాయంత్రం నిర్వహించనున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు. ఈ విజయోత్సవ సభకు సంబంధించిన పోస్టర్ ను మంత్రి గంగుల కమలాకర్ మంగళవారం మంత్రి మీ సేవ కార్యాలయంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, నాయకులు మెచినేని అశోక్ రావు, రాజేశ్వర రావు, కర్ర సూర్య శేఖర్, శ్రేయాస్ మీడియా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్‌లో సిపిఆర్ టెస్ట్‌పై అవగాహన సదస్సు




కొత్తపల్లి,మార్చి04( మనంన్యూస్): కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.కేశవ రెడ్డి, వి.రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు సిపిఆర్ టెస్ట్ అవగాహన కల్పించారు.యూత్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కోఆర్డినేటర్ రమణ, జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ రెడ్డి గుండె నొప్పి లేదా శ్వాసకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలో విద్యార్థులకు ఒక బొమ్మ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి ,ఉపాధ్యాయులు,విధ్యార్థులు పాల్గొన్నారు.జ

## సర్వాయి పాపన్నకు ఘన నివాళులు

చొప్పదండి, మార్చి04( మనంన్యూస్): స్థానిక పట్టణ గౌడయువజన సంఘం అధ్యక్షులు పుదరి మధు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 324వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చొప్పదండి గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ తొలి రాజు అని బహుజన రాజ్యాధికార పోరాట యోధుడని మొగలాయి దౌర్జన్యాల ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిని ప్రశాంత్ , మేడి రాకేష్ , బొడిగే గంగరాజు , గుర్రం సాయి, కోటగిరి ప్రశాంత్, బత్తిని ప్రవీణ్, బుర్ర హరీష్ బోడిగే ప్రవీణ్, బోడిగే రమేష్, బొడిగె యుగంధర్, బొడిగె శ్రావణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ జయంతినిసెలవు దినంగా ప్రకటించాలి



కరీంనగర్, మార్చి04 (మనం న్యూస్): హనుమాన్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని న్యాయ వాది ,హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలోడిమాండ్ తెలిప్సారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే హనుమాన్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్



కరీంనగర్ బ్యూరో, మార్చి04( మనంన్యూస్) : కంటి వెలుగు శిబిరాలను 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. మంగళ వారం కరీంనగర్ పట్టణంలోని 58వ డివిజన్ కెమిస్ట్ భవన్ లో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున కంటి సమస్యలు ఉన్న వారందరూ శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. కంటి చూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను అప్పటికప్పుడే ఇవ్వడం జరుగుతుందని, డిస్క్రైబ్ అద్దాలను వారం రోజుల్లోగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించకునేల అధికారులు మోటివేట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పిడి మెప్మా బి.రవీందర్ వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బీజేపీ సీనియర్ నాయకుడు తంగెడ రాజేశ్వర్‌రావు

పెద్దపల్లి, ఏప్రిల్ 04(మనం ప్రతినిధి): భారతీయ జనతాపార్టీ పెద్దప ల్లి జిల్లా అధ్యక్షులుగా రావుల రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్‌గా నియ మితులైన దాడి సంతోష్‌లు హైదరాబాద్ నుండి బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్న తరుణంలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈసన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ హాజరు అవుతారని బీజేపీ సీనియర్ నాయకు డు తంగెడ రాజేశ్వరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ నూతనంగాజిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్‌గా ఎన్నికై తొలి సారి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్నారని వారికి ఘన స్వాగత కార్యక్రమం చీకురాయి రోడ్డు నుండి నందన గార్డెన్స్ వరకు ర్యాలీ ఉంటుందని పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

వీణవంక-ఏప్రిల్ 04(మనంన్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో పోషణ్‌అభియాన్ కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ హాజరై మాట్లాడుతూ గర్భిణిమహిళలకు అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే బాలబాలికలకు మంచి పోషకాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పోషణ్‌పక్వాడ పథకం ప్రవేశపెట్టిందని గర్భిణిస్త్రీలు, బాలింతలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని అన్నారు. అనంతరం ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు సమాజానికి ఎంతో సేవలందిస్తున్నాయని అన్నారు. రక్తహీనత,పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులు, బాలింతలు, గర్భిణిస్త్రీలకు అంగన్‌వాడిలోఅందించే మిల్లెట్స్ తో కూడిన పౌష్టికాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ కొమురయ్య, వార్డు సభ్యులు ,అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, అధికారుల బృందం, తదితరులు పాల్గొన్నారు.





## గోల్డ్ మెడల్స్ సాధించిన కాకతీయ టెక్నో విద్యార్థులు

పెద్దపల్లి, ఏప్రిల్ 04(మనం ప్రతినిధి): సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషనల్ వారు నిర్వహించిన (ఇంటర్నేషనల్ మాథ్స్ ఒలింపియాడ్), (నేషనల్ సైన్స్ ఒలింపియాడ్)లో కాకతీయ టెక్నో పాఠశాలకు చెందిన 9మంది విద్యార్థులు నయనిక (2) హన్సిత్‌రెడ్డి (2), ప్రీతి (4),హవిష్ జై(4),హర్షిత్ (5),వర్షకృతి (5),షారోన్ సుజాత (5) గోల్డ్ మెడల్స్ సాధించారు. గోల్డ్ మెడల్స్ సాధించిన కాకతీయ టెక్నో విద్యార్థులకు అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ మంగళవారం ఆయన చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అండ్ సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషి,పట్టుదల వలన ఈమెడల్స్ సాధించారని కరస్పాండెంట్ శ్రీధర్ తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి స్వాతితో పాటు ఉపాధ్యాయులు ఖాజీమ్,రజి త పాల్గొన్నారు.

## బిజేపి బూత్ కమిటీల ఎన్నిక



వీణవంక-ఏప్రిల్ 04(మనం న్యూస్): మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి,మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ల ఆధ్వర్యంలో మంగళవారం భారతీయ జనతాపార్టీ నూతన బూత్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. 93,94 బూత్ అధ్యక్షులుగా కర్రె నాని, కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శులుగా గోనెల పెద్దులు, ఆర్సం శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, నాయకులు మారం తిరుపతిరెడ్డి, సంధి సురేందర్‌రెడ్డి, దూలం సురేష్, పల్లెర్ల కిరణ్, శంకర్,చంద్రయ్య, రమేష్, కనుకయ్య, శ్రీను,కుమార్, రవి, ప్రశాంత్,శ్రీకాంత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గెల్లుకు మాదాడి శుభాకాంక్షలు



తిమ్మాపూర్, ఏప్రిల్ 4 (మనం న్యూస్): తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు బిఆర్ఎస్ ఎల్పీ కార్యదర్శి మాదాడి రమేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం గెల్లును మర్యాదపూర్వకంగా కలిసిన రమేష్ రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు.

# బంగారు తెలంగాణ పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

## ఎన్ఎస్‌యుఐ జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షుడు విజయ్ పటేల్

మెట్‌పల్లి,ఏప్రిల్04(మనం న్యూస్) : బంగారు తెలంగాణ పేరుతో విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఎన్ఎస్ యుఐ జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షుడు బీర్కుల విజయ పటేల్ అన్నా రు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పదవతరగతి పరిక్షలు మూడో తేదిన జరిగిన తెలుగు అనగా 4వ తేదీన జరిగిన హిందీ పరిక్ష పత్రాలు లీక్ అవ్వడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. పరిక్ష ప్రశ్న పత్రాల లీక్ పై నిరసిస్తూ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరు వెంటక్ నిరసన తెలిపితే అక్రమ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ ప్రశ్న పత్రాలు లీకుకు భాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ అప్సర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొల్కం శివ, నాయకులు రవి కాంత్, శ్రీను, శ్రీనాథ్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.



# బల్మూరి వెంకట్‌ను అరెస్ట్ చేయడం హేయమైన చర్య

## పరీక్షల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం

## రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పింది

వీణవంక-ఏప్రిల్ 04 (మనం న్యూస్): పదవతరగతి పరీక్షలు ప్రారంభమైన రోజే తెలుగు ప్రశ్నాపత్రము లీక్ కావడం తో గత సోమవారం రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఎస్ఎస్‌సి బోర్డు ముందు అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ధర్నాకు దిగగా వెంకట్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి. సాహెబ్‌హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ గత 75 సంవత్సరాల నుండి ఏ రాష్ట్రంలో జరుగని వివిధ పోటీ పరీక్ష పేపర్‌ల లీకేజిలు కేవలం తెలంగాణలో జరుగడం అధికారుల చేతకానితనానికి నిదర్శనమని, అధికారులు తెచ్చిన డిజిటల్ పరికరాలు పదవ తరగతి పరీక్షహాల్ లోకి ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. కొందరు ఉపాధ్యాయులు తమకు ఉండే అధికారాలను దుర్వినియోగం చేసి విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాటమాడకుండా సుపరిపాలన అందించాలని లేని పక్షంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని, ఈ లీకుల వ్యవహారంపై సిబిఐ చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చదువు జైపాల్‌రెడ్డి, ఈదునూరి పైడికుమార్, ఎండి.రజాక్, సాయిలు, గట్టయ్య, రంజిత్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



మల్లాపూర్, ఏప్రిల్04(మనం న్యూస్) : మండంలోని సంగం శ్రీరాంపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జరుపుల గోవిందు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బడుగు బలహీన వర్గాల పిల్లలు ఎక్కువగా విద్యను అభ్యసిసార్తరని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ వేడుకలో సర్పంచ్ దిలీప్, ఉపాధ్యాయునిలు శారదా వనిత, శైలజ, నాగమణి, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా

# ధాన్యం సేకరించాలి

### జాయింట్ కలెక్టర్ బి.ఎస్ లత

జగిత్యాల,ఏప్రిల్04(మనం న్యూస్) : రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని నాణ్యమైన ధాన్యాన్ని కోనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.ఎస్ లత అన్నారు. స్థానిక పోన్నాల గార్డెన్ లో సెర్ప్ వరి ధాన్యం కోనుగోలు నిర్వహణపై సిబ్బంది కి, సెంటర్ నిర్వహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీజన్ లో సెర్ప్ ద్వారా 144 ప్యాక్స్ ద్వారా 275, మొత్తం 419 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఇట్టి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ధాన్యంలో తప్ప తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని నిర్వహకులకు ఇవ్వాలని, పేరు నమోదు సమయంలోనే రైతుకి సంబంధించి ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రులను కేంద్రం వారికి అందజేయాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించిన ధాన్యాన్ని తూకం వేయాలని నిర్వహకులు కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, హమాలీలు, పూర్తి స్థాయిలో ఉండేలా చూడాలని, ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు చూడాలని, లారీల కోరత లేకుండా, మిల్లులో సక్రమంగా ధాన్యం దింపే విధంగా జిల్లా అధికారులు చూడటం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జగిత్యాల, మెట్పల్లి ఆర్డివో లు మాధురి, వినోద్కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కుందారపు




లక్ష్మినారాయణ, డిఎస్ఓ చందన్కుమార్, మార్కెటింగ్ జిల్లా అధికారి రంజిత్ కుమార్, సెర్ప్ ఎపిడి ఎస్. సుధీర్, డిపియం లు మల్లేషం, వెంకటేషం, వనజ, మణిక్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి సరిత, కోశాధికారి ఎం.డి ముంతాజ్, అన్ని మండలాల ఏపియం లు, డియంజిలు, సీసీలు, మండల సమాఖ్యల అధ్యక్షురాల్లు, మార్కెటింగ్ కేంద్రాల అధ్యక్షురాళ్లు, విఓఏ లు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్పార్టీ పెగడపెల్లి నూతన కమిటి ఎన్నిక




జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 04(మనం న్యూస్) : పెగడపెల్లి మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టి ఆఫీసు నందు రాష్ట్ర కార్యదర్శి దొడ్డె సమ్మన్న నియోజకవర్గ ఇంచార్జ్ నక్క విజయ్కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్ను కోవడం జరిగింది. నూతన కమిటి పెగడపెల్లి మండల అధ్యక్షులుగా గోడుగు నరేష్, ఉపాధ్యాక్షులుగా దీకొండ అజయ్, జనరల్ సెక్రట రిగా లంక క్రాంతికుమార్, కార్యదర్శిగా అరెల్లి రాకేష్, కోశాధికారిగా మల్యాల రవి, నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి రాష్ట కార్యదర్శి దొడ్డె సమ్మన్న మాట్లాడుతూ మీరంతా సైనికులు లా పనిచేయాలని బహుజన రాజ్యం వచ్చేంత వరకు వెనుతిరగద్దని ఆయా పార్టీల వారు మీకు ఎరవేసి మీకేం కావాలో చెప్పండి అని ప్రలోభ పెట్టి బహుజన రాజ్యానికి అడ్డుపడతారని తెలియజేశారు. అదే విధంగా ఒక వేళ డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కావాలి అనుకుంటే ఏ పార్టీలోనైనా ఆయనకు సంక్షిత స్థాణం ఉండేది కాని ఈ బహుజనులకు రాజ్యాదికారం అనువార్యమని రాజ్యాదికారం ద్వారానే మన హక్కులను సాధించుకుంటామని విద్యా వైద్య ఆర్థికం మెరుగుపడితే బీసీ ఎస్సి, ఎస్టి మైనార్టిలందరు కూడా ఈ రాష్ట్రంలో కూడా అత్యధిక శాతం ఉన్న జనాల దగ్గర సంపద ఎందుకు లేదని గుర్తించి ఆరున్నర సంవత్సరాల పదవి కాలాన్ని తునప్రాయంగా వదులుఓని రాష్ట్రంలో ఉన్న బహుజనులందరికి న్యాయం జరగాలంటే ఉన్న బహుజనులందరికి న్యాయం జరగాలంటే బహుజన సమాజ్ పార్టీ ద్వారానే సాధ్యమైతుందని రావడం జరిగింది. ధర్మపురి నియోజకవర్గంలో ఉన్న బహుజనులంతా ఏకమై ఈసారి వచ్చే ఎలక్షన్లు సంపన్నలకు బుద్ధి చెప్పాలని ఏనుగు గుర్తుపై ఒటు వేయాలని కోరారు. దానికి మీరందరు కూడా నిరంతరం పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ధర్మపురి బహుజన సమాజ్ పార్టి నియోజకవర్గ జనరల్ సెక్రటరి నక్క గంగాధర్, మహిళా అధ్యక్షురాలు మంజు లీలా గౌడ్, నియోజకవర్గ కోశాధికారి దీకొండ రాజు, జిల్లా ఈసి మోంబర్ సిపల్లి బాబు, సీనియర్ నాయకులు కొత్తూరు శంకర్ లంక స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి నిత్యాన్న ప్రసాద సేవకు నూతన ఆసుపత్రిలోస్థలం కేటాయింపు వసతి నిర్మాణంకు సహకారం కోసం ఎమ్మెల్యేకు వినతి



జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 04(మనం న్యూస్) : జగిత్యాల లో సత్యసాయి నిత్యాన్న ప్రసాద సేవకు నూతన ఆసుపత్రిలో స్థలం కేటాయింపు వసతి నిర్మాణంనకు 10 లక్షల ఆర్థిక సహకారం కోసం మంగళవారం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, నిత్యాన్నదాన సేవా ట్రస్ట్ సభ్యులు వినతి పత్రాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ కు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి పాతబస్టాండ్ జగిత్యాల యందు శ్రీసత్యసాయి నిత్యాన్న ప్రసాద సేవ అనే సేవా కార్యక్రమాన్ని 2016 ఆగస్టు లో ప్రారంభించుకోని అందరి సహకారంతో ఇప్పటి వరకు కోనసాగిస్తూ వస్తున్నామని, 2020 లో జగిత్యాల అభివృద్ధి పనులలో భాగంగా రోడ్ల వెడల్పులో అప్పటివరకు వున్న వసతిని కోల్పోవలసి వచ్చింది. అప్పటినుండి సత్యసాయి మందిరంలో వంటలు చేసి ప్యాకేట్స్ రూపంలో తెచ్చి హాస్పిటల్ యందు పంచుతూ ఆ సేవను యాదావిధిగా కోనసాగిస్తూ వస్తున్నామని అన్నారు. అయితే ఇలా అధిక శ్రమ, వ్యయం వల్ల కలిగే ఇబ్బందిని ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ దృష్టికి స్థలం లేని కారణంగా తప్పకుండా కొత్త హాస్పిటల్ ప్రాంగణంలతో ఏర్పరుచుకోనే విధంగా సహకరిస్తానని గతంలో హామి ఇవ్వగా ఇప్పుడు నూతనంగా నిర్మించిన మాతాశిశు ఆసుపత్రి యందే జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సంస్థ సభ్యులను పిలిచి మాట్లాడడం జరిగింది. వారి సూచన మేరకు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి సూపరింటేండ్ డా.రాములని కలవడం జరిగింది. ఎమ్మెల్యే స్థలం కేటాయించడం తో పాటు రూపాయలు 10,00,000 ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తానని తెలిపారు. అందరికి అనుకూలంగా ఉండే చక్కని నూతన వసతిని నిర్మించుకోవాలని సూచించారు. కన్వీనర్ బట్టు రాజేంధర్, చిటుమల్ల లక్ష్మినారాయణ, కోటగిరి మహేంధర్, ఎర్ర సత్తయ్య లు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

జమ్మికుంట రూరల్, ఏప్రిల్ 4 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన మామిడి మధునయ్య గౌడ్ (58) అనే గీతా కార్మికుడు తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలపాలయ్యారు. అతన్ని గమనించిన స్థానిక గీతకార్మికులు హుటాహుటిన హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అతన్ని పరీక్షించిన వైద్యులు నడుం విరిగినట్లు తెలిపారని బాధితుని కుటుంబ సభ్యులు చెప్పారు. కల్లు గీత జీవనోపాధిగా కొనసాగుతున్న మధునయ్య తీవ్ర గాయాల పాలవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతని కుటుంబాన్ని ఆదుకునే చర్యలు చేపట్టి, ఆస్పత్రి ఖర్చులతో పాటు నష్టపరిహారాన్ని అందించాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ కోరారు. తాటి చెట్టు పై నుండి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మరికొందరు తీవ్రంగా గాయపడి కుటుంబాలు ఆర్థికంగా చితికి



పోతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి గీత కార్మికులకు పూర్తి సబ్సిడీపై సేఫ్టీ మోకులు, ద్విచక్ర వాహనాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజలకు మరింత చేరువ కావడానికే

# 'ఠాణా దివస్'

## ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 4 (మనం న్యూస్): ప్రజలకు మరింత చేరువై, వారి సమస్యలను పరిష్కరించడానికే ఠాణా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో నెలకొన్న భద్రత సమస్యలు, ఫిర్యాదులను పరిష్కారం కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన 'ఠాణా దివస్' కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని మొదటి సారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లోప్రారంభించిన ఎస్పీ, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు 53 అర్జీలు స్వీకరించిన ఆయన, సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీచేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా వెళ్ళడానికి 'ఠాణా దివస్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. తమ పరిధిలో లేని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి కలెక్టర్ ద్వారా తీసుకపోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రజల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. భూ సమస్యలలో క్రిమినల్ సమస్య ఉంటే వాటిలో సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఏఎఫ్ఆర్ఐ నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ భూములను ఆక్రమించే వారిపై క్రిమినల్ కేసులతో పాటు పిడి ఆక్ట్ నమోదు చేయాలని సూచించారు. సివిల్ సమస్యలకు సంబంధించి సమస్యలలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో అవగాహన కల్పించడంతో పాటు రిటైర్డ్ తహసీల్దార్, డిఎస్పీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భార్యభర్తల గోడవల్లో భర్తకు దూరంగా ఉంటున్న భార్యకు జీవన భత్యం కొరకై లీగల్ సర్వీసెస్ అథారిటీతో మాట్లాడి భర్తల నుండి ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దేశంలో తెలంగాణ పోలీస్ శాఖ అగ్రభాగంలో ఉన్నదని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని స్థాయిలో వినియోగించుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రజలతో మమేకం అవుతూ సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీసులు నిరంతరం బాధితుల పక్షాన నిలుస్తారని, బాధితులకు న్యాయం చేయడం పోలీసుల కర్తవ్యంలో ఒక భాగమేనని, శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఇతివృత్తంగా క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యలను విన్నపాలు స్వీకరించి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం కోసం తగిన చర్యలు చేపడుతామని అన్నారు.'ఠాణా దివస్' కార్యక్రమాన్ని ప్రతి నెలలో మొదటి మంగళవారం ఒక పోలీస్ స్టేషన్లో నిర్వహించి దాని పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించి,దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను, గ్రామాల్లో నెలకొన్న భద్రత సమస్యలను చట్టపరంగా పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐలు బన్సీలాల్, వెంకటేష్, ఎస్ఐలు నాగరాజు, రఫిక్ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

---

## హత్యాయత్నం కేసులో ఇద్దరి అరెస్ట్: రూరల్ సిఐ ఉపేందర్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 4 (మనం న్యూస్): హత్యాహత్నం కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ ఉపేందర్ పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సిఐ కథనం మేరకు తంగళ్లపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామం భారత్‌నగర్ కాలనీకి చెందిన చిట్యాల శైలజకు బాలకృష్ణ అనే వ్యక్తితో గత ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలున్నారు. గత కొంత కాలంగా శైలజకు అదే గ్రామానికి చెందిన మరిది వరస అయిన చిట్యాల శ్రీకాంత్ అనే వ్యక్తికి మధ్య అక్రమ సంబంధం ఏర్పడింది. వారిద్దరూ తరచు ఫోన్ లో మాట్లాడుతున్న క్రమంలో భర్త అడ్డు చెప్పాడు. దీంతో వారిద్దరు కలిసి బాలకృష్ణ అడ్డు తొలగించుకోవాలనే పథకం రచించారు. ఈ క్రమంలో ఈ నెల 3వ తేదీ శైలజ, శ్రీకాంత్ లు కలసి పొలం వద్దకు వెళ్లి, ఎవరికీ అనుమానం రాకుండా బాలకృష్ణను విద్యుత్ షాక్‌తో హతమార్చాలని కుట్ర పన్నారు. పొలం వద్దకు వెళ్లిన బాలకృష్ణకు విద్యుత్ షాక్ తగిలే విధంగా ఏర్పాట్లు చేశారు. కానీ వారి ఏర్పాటు చేసిన ఉచ్చు నుంచి బాలకృష్ణ తృటిలో తప్పించుకొని ప్రాణాపాయం నుండి భయటపడటంతో శైలజ, శ్రీకాంత్‌లు అక్కడ నుంచి పారిపోయారు. ఈ విషయంలో బాలకృష్ణ తంగలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, శైలజ, శ్రీకాంత్ లు వరంగల్ పట్టణంలో ఉంటున్నారనే సమాచారం వచ్చిందని తెలిపారు. దీంతో మంగళవారం వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కి తరలించినట్లు సిఐ ఉపేందర్ పేర్కొన్నారు.

---

# తెలంగాణ టూరిజం

# కార్పొరేషన్ చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్

### హుజురాబాద్‌కు మరో పదవి

### విద్యార్థి నాయకునికి దక్కిన గౌరవం



జమ్మికుంట, ఏప్రిల్ 4 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితుల య్యారు. ఈ మేరకు సిఎం కెసిఆర్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. దీంతో హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన మరో నాయకునికి రాష్ట్ర స్థాయి పదవి వరించినట్లయింది. తెలంగాణ విద్యార్థి ఉద్యమ కెరటం తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన యువ నాయకుడు హుజూరాబాద్ నియోజకవర్గం ముద్దుబిడ్డ గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు ముఖ్యమంత్రి టూరిజం శాఖ చైర్మన్ పదవిని ఇవ్వడంతో నియోజకవర్గంలో టిఆర్ఎస్ వి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ఎన్నో కేసులను ఎదుర్కొని రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించిన శ్రీనివాస్ యాదవ్ కు హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసే అవకాశాన్ని కెసిఆర్ కల్పించారు. అయితే ఈ ఉపఎన్నికలో ఓటమి చెందిన శ్రీనివాస్ యాదవ్ ఆత్మస్థైర్యంతో నియోజకవర్గంలో నిత్యం పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా తనకే టికెట్ లభిస్తుందన్న ధీమాతో ఉన్న శ్రీనివాస్ యాదవ్, ఆయన వర్గీయులకు, పాడి కౌశిక్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నట్లు కెటిఆర్ ప్రకటన అయోమయానికి గురి చేసింది. దీంతో శ్రీనివాస్ యాదవతో పాటు ఆయన వర్గీయులు పార్టీ కార్యక్రమాల్లో అంత చురుగ్గా పాల్గొనలేదనే చెప్పవచ్చు. హుజురాబాద్ నియోజకవర్గంలో గెలుపు విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కెసిఆర్, ఆ దిశగానే శ్రీనివాస్ యాదవ్‌కు టూరిజం శాఖ చైర్మన్‌గా నియమించారు. తనకు సిఎం ఆశీస్సులున్నాయని పదే పదే పేర్కొనే శ్రీనివాస్‌కు ఆయన ఆశించిన విధంగానే కెసిఆర్ రాష్ట్ర స్థాయి పదవిని కేటాయించడం పట్ల హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.